بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 07.04.2023 (Telugu)**

## హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం రచనల ఆధారంగా జుమా అధ్యాయపు ఆరంభ సూక్తుల విశ్లేషణ, వాగ్దత్త మసీహ్ కాలపు సంకేతముల ప్రస్తావన వ్యతారేకుల దుష్టత్వము నుండి సురక్షితంగా వుండుటకు, ప్రపంచ సాధారణ స్థితులకు, పాలస్తీనా ముస్లిముల కొరకు పవిత్ర రమజాన్‌లో ప్రత్యేక దుఆల పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 07.04.2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ. بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ. اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ. الرَّحۡمٰنِ الرَّحِيۡمِ. مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ. اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ. اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ. صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ.

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. అల్లాహ్ తఆలా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ధర్మమును, శాసనమును సంపూర్ణము, పరిపూర్ణము చేసెననే విషయమును పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లు ప్రకటించెను. اَلۡيَوۡمَ اَكۡمَلۡتُ لَكُمۡ دِيۡنَكُمۡ وَاَتۡمَمۡتُ عَلَيۡكُمۡ نِعۡمَتِيۡ وَرَضِيۡتُ لَكُمُ الۡاِسۡلَامَ دِيۡنًا అనగా ఈనాడు నేను మీ మతమును మీ కొరకు సమగ్ర మొనర్చినాను. మీకు నేను చేయవలసిన ఉపకారమునంతయును చేసితిని. ఇస్లాంను మీకు మతముగా ఎన్ను కొన్నాను. ముస్లిములకు ఒక సంపూర్ణ, పరిపూర్ణ శాసనము అందించి అల్లాహ్ తఆలా వారిపై ఒక పెద్ద ఉపకారము చేసెను. చివరి ధర్మము, అల్లాహ్ తఆలాకు ఇష్టమైన ధర్మము ఇస్లాం మాత్రమేనని అన్ని మతాలలో ఇస్లాం మాత్రమే అల్లాహ్ తఆలాకు ఇష్టమైన మతమని ప్రకటించెను. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందగోరినచో ఇస్లాంను స్వీకరించకుండా, దీని బోధనను ఆచరించకుండా మరో మార్గము లేదు. పవిత్ర ఖుర్‌ఆన్ బోధన మాత్రమే మానవుని సద్గుణముల, ఆధ్యాత్మిక ప్రగతికి ఏకైక మార్గమని అల్లాహ్ తఆలా ప్రకటిస్తున్నాడు. వాస్తవానికి ఇదెంతటి సంపూర్ణమైన బోధన అనగా ప్రాపంచిక అభివృద్ధి మార్గముల కొరకు కూడ ఇదే బోధన ఉపయోగపడును.

ఈ బోధన గురించి అల్లాహ్ తఆలా اَكۡمَلۡتُ అనగా నేను పూర్తి చేశానని ప్రకటించెను. ఎందుకనగా మానవుని సర్వ సామర్థ్యములు అవి సద్గుణములు, ఆధ్యాత్మిక లేదా శారీరకమైనను వాటిని పవిత్ర ఖుర్‌ఆన్‌ను ఆచరిస్తేనే పొందవచ్చును. మానవునికి అవసరమయ్యే అవసరాలన్ని అన్ని విధాలా పవిత్ర ఖుర్‌ఆన్ పూర్తి చేయునని اَتۡمَمۡتُ అనే పదముతో చాలా గట్టిగా ప్రకటించెను. పవిత్ర ఖుర్‌ఆన్ వివరించని అవసరము మరొకటి లేనే లేదు. అనగా మానవుని ప్రాపంచిక అవసరాలు కావచ్చును లేదా ఆధ్యాత్మిక అవసరాలు కావచ్చును లేదా సద్గుణముల ప్రమాణాలను పొందు మార్గములు కావచ్చును.

ఈ సూక్తితో పవిత్ర ఖుర్‌ఆన్ ఇట్లు ప్రకటించెను. భవిష్యత్తులో మానవుని మనుగడకు ఈ

బోధనతోనే నమ్మకము గలదు. ఈ బోధన సదా మానవులందరి కొరకు ఉపయోగపడును. పవిత్ర ఖుర్‌ఆన్ కంటే ముందు అవతరించిన బోధనలన్ని తాత్కలికమైనవి, ఆ కాలమునకు అనుగుణంగా ఉన్న టువంటి బోధనలు.

ఈ విషయమును వివరించుటకు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు ప్రకటించిరి. దీనితో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ ఉద్దేశము కూడ పూర్తి అయినదని తెలుస్తుంది. ఇంతటి పరిపూర్ణమైన శాసనము వారి సల్లంపై అవతరించినందున వారే సంపూర్ణ, చివరి ప్రవక్తగా నిలిచినారు. పవిత్ర ఖుర్‌ఆన్‌ను చివరి గ్రంథమని, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అంతిమ ప్రవక్త అని విశ్వాసము కలిగి ఉన్నప్పుడు హ్రజత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ప్రకటనల పరిస్థితి ఏమిటి, అ కాలములో వారు (అ) అవతరించవలసిన అవసరమేమిటి? అని విమర్శకులు విమర్శిస్తారు. దీనికి వారు (అ) ఒక సందర్భమున ఇట్లు కూడ జవాబు ఇచ్చారు. మీరు ఇస్లామీయ బోధనలను ఆచరిస్తున్నచో నేను రావలసిన అవసరం లేదు. కాని ఈ కాలపు సామాన్య స్థితి, ప్రత్యేకంగా ముస్లిముల స్వంత స్థితి ఒక బోధకుడు అవసరమని ప్రకటిస్తుంది.

వారు (అ) తమ కరపత్రములు, రచనలు, పుస్తకములలో ప్రతి చోట ఇట్లు తెలిపిరి. నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బానిసగా, వారి శాసనము, ధర్మము, పవిత్ర ఖుర్‌ఆన్ బోధనను ప్రపంచములో వ్యాపింపజేయుటకు వచ్చాను. ఇదే ఘనకార్యమును వారు నిర్వహించారు. దీనినే కొనసాగించుటకు అహ్మదియ్య జమాఅత్ స్థాపించబడెను. ఇదే పనిని వారు (అ) అందించిన లిటరేచర్, వారు ఉపదేశించిన ఖుర్‌ఆన్ విశ్లేషణ ప్రకారము అహ్మదియ్య జమాఅత్ కొనసాగిస్తున్నది. ఈ లక్ష్యమును మనమెంత వరకు నెరవేరుస్తున్నామో ప్రతి అహ్మదీ ఆత్మ పరిశీలన చేసుకోవలెను. సామూహికంగా ఒక రకమైన కార్యక్రమాలు ఉన్నాయి, అవి జరుగుతున్నవి. కాని వ్యక్తిగతంగా కూడ జరగవలెను. ఈ లక్ష్యమును మనము గుర్తుంచుకున్నప్పుడే మన బైఅత్ ఉద్దేశము నెరవేరును. ఇందుకు మనము పవిత్ర ఖుర్‌ఆన్‌ను చదవవలసిన, అర్థము చేసుకోవలసినది అవసరమున్న విషయమును ఎల్లప్పుడు గుర్తుంచు కోవలెను. ఇందుకు ఉత్తమమైన మార్గములు హ్రజత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం పుస్తకములు, రచనలు, ఉపదేశములే.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. పవిత్ర ఖుర్‌ఆన్ అధికారములను పూర్తిగా ఆమోదిస్తాననే విషయము పది బైఅత్ నిబంధనలలో కూడ గలదు. మనలోని ప్రతి ఒక్కరు ఈ మార్గదర్శనమును ఆచరించుటకు నిర్ణయించుకొన్నచో మనము మన ఆధ్యాత్మికతలో ప్రగతి చెందెదంతో పాటు మన సమాజము సైతం స్వర్గసీమగా మారును.

హ్రజత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఆధారంగా హుజూరె అన్వర్ ఇట్లనిరి. మానవుడు సహజంగా ఎంత వరకు దిగజారవచ్చునో, ఎంత వరకు దుర్మార్గము, దుష్కర్మలలో ముందుకు వెళ్లవచ్చునో

ఆయా చెడ పనులన్ని పవిత్ర ఖుర్ఆన్ ద్వారా సంస్కరించబడెను. అందుకే మానవులలో ఈ చెడులన్ని ఏర్పడినప్పుడే అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌ను పంపెను. క్రమ క్రమంగా మానవుని స్థితి ప్రతి చెడు విశ్వాసము, దుష్కర్మలలో లీనమైపోయెను. అటువంటి సమయములోనే దైవ వివేకము ఇటువంటి సంపూర్ణ శాసనమును పంపించెను. ఎందుకనగా దుష్టత్వములు పుట్టకముందే ఇటువంటి ప్రజలకు ఈ నేరములు, చెడు విశ్వాసముల గురించి సూచించుట వలన వారికి అసలే తెలియని పాపముల వైపు వారికి ఆకర్షణ కల్పించినట్లగును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. విజ్ఞానులు, వివేకులు పై స్థాయిలో ఉందురు, సాధారణ వ్యక్తికి సమానంగా వారు కాలేరు. దేవుని శాసనము మానవుని వాక్యముల కంటే గొప్పగా వుండుట అనివార్యము. దేవుని జ్ఞానము మానవుని వాక్యముల వలె వుండదు. అన్ని విధాలా సంపూర్ణమనే ప్రకటన పవిత్ర ఖుర్ఆన్ వెల్లడించెను. దీనికి పోటీగా మరో వాక్యము నిలవ లేదు, ఇక ముందు కూడ నిలవదు. ఈ పవిత్ర శాసనమును పాటించినవారి నుండే దీని ప్రభావములు బహిర్గతము కావచ్చును. దీనిని పాటించిన వారు మాత్రము అసాధారణ శుభములను పొందుట పవిత్ర ఖుర్ఆన్ విశిష్టతే.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్ తన సాహిత్యము, వాక్చాతుర్యమును సత్యము, అత్యవసరముతో కలిపి వెల్లడించెను. అన్ని ధార్మిక సత్యములను ఆవహించి చూపించెను. ఇందులో ప్రతి వ్యతిరేకి కొరకు నిజమైన నిదర్శనములు నిండి వున్నాయి. ఏ విషయములలో పీడనము చూసెనో వాటి సంస్కరణకు గట్టిగా ప్రయత్నించెను. అన్ని రకాల రోగులకు చికిత్స గలదు. బూటకపు మతముల అపోహను తుడిచిపెట్టెను. ప్రతి ఒక్క విమర్శకు సమాధానమిచ్చెను. ఇది వెల్లడించని సత్యము ఏదియును లేదు. ఏ విషయమును అనవసరంగా ప్రస్తావించలేదు. ఏ విషయమును అసందర్భంగా ప్రస్తావించలేదు. ఏ పదమును వృథాగా ప్రస్తావించలేదు. సాహిత్యమును ఎంత ఉత్తమంగా ప్రస్తావించెననగా దీని జ్ఞానము గతము, భవిష్యత్తు కొరకు ఈ గ్రంథములో పూరించబడెను. దీని బోధన ఎలా ఉన్నదనగా దీని విశ్లేషణలు ప్రతి కాలము ప్రకారము విద్యను అందించును. కొద్ది పదాలలోనే జ్ఞాన నదులను ప్రవహింపజేసిన గ్రంథమును ఎవరైనా చూశారా. ప్రతి మతమునకు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం సవాలు విసినారు. రండి దీని ప్రాముఖ్యతలను నేను మీకు చూపిస్తాను. నేటి వరకు ఎవరు ఈ సవాలుకు సమాధానము ఇవ్వలేదు. అయినను అహ్మదీయులమైన మనపై అవమాన నింద మోపుతారు. పవిత్ర ఖుర్ఆన్‌ను పూర్తిగా ఆచరించిన వ్యక్తి మాత్రమే మా దృష్టిలో విశ్వాసి.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మోక్షము కొరకు అల్లాహ్ తఆలా పదే పదే ఇట్లు ఉపదేశించెను. మొదట అల్లాహ్‌ను సాటిలేనివానిగా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను నిజమైన ప్రవక్తగా నమ్మవలెను. పవిత్ర ఖుర్ఆన్‌ను అల్లాహ్ తఆలా గ్రంథమని భావించవలెను. పవిత్ర ఖుర్ఆన్ దైవవాణి స్థాయి గురించి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్

మాదిరిగా రచించగలమనే వారిపై దేవుని శాపము పడును. పవిత్ర ఖుర్ఆన్ ఒక మహిమ. దీని మాదరిగా మానవులు, జిన్నాతులు రచించలేరు. మానవుని జ్ఞానము సమకూర్చలేని విజ్ఞానములు, విశిష్టతలు ఇందులో గలవు.

ఖుత్బా చివరలో రమజాన్‌లో దుఆల వైపు దష్టిసారించగలరని తెలుపుతు ఇట్లనిరి. జమాఅత్ వ్యతిరేకుల దాడుల నుండి సురక్షితంగా వుండుటకు ప్రత్యేకంగా దుఆలు చేయండి, అల్లాహ్ తఆలా ప్రతి దృష్టుని చెయ్యిని కట్టడి చేయుగాక! వారిని శిక్షించు గాక! ఇలాగే ప్రపంచ సాధారణ పరిస్థితుల కొరకు, పాలస్తీనా ముస్లిముల కొరకు కూడ ప్రత్యేకంగా దుఆలకు పిలుపునిస్తు అల్లాహ్ తఆలా వారిని క్రూరుల దౌర్జన్యము నుండి రక్షించుగాక! అని దుఆ చేసిరి.

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ
اَعْمَالِنَا مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ
عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ اِنَّ اللّٰہَ یَأْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ یَعِظُکُمْ
لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*